ఆవిర్భావ దినోత్సవ కేక్‌కట్ చేస్తున్న జీఎంలు, అధికారులు

ఎన్టీపీసీలో ఘనంగా రైజింగ్‌డే

జ్యోతినగర్, నవంబర్ 7: కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఎన్టీపీసీలో ప్రాజెక్టు స్థాయి రైజింగ్‌డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ పరిపాలన భవన్‌లో జరిగిన వేడుకల్లో ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెన్సీ, ఐఅండ్‌ఎం జీఎంలు అలోక్ త్రిపాఠి, సంజీబ్ సాహా, ఇతర జీఎంలు పాల్గొని ఎన్టీపీసీ జెండాను ఆవిష్కరించి ఉద్యోగులతో ఎన్టీపీసీ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గాలిలోకి బెలూన్‌లను వదిలారు. ఈ సందర్భంగా జీఎం అలోక్ త్రిపాఠి మాట్లాడారు. 1975లో ఎన్టీపీసీ ప్రయాణంతో సాధించిన మైలురాళ్లను పేర్కొన్న జీఎం దేశ ఆర్థిక అభివృద్ధిలో ఎన్టీపీసీ ముఖ్య భూమిక భూమికను పోషిస్తుందన్నారు. ఇక్కడ రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టు యూనిట్ల పురోగతిని వివరించారు. అనంతరం న్యూఢిల్లీ నుంచి ఎన్టీపీసీ రైజింగ్‌డే వేడుకలను ఏడీఎం బిల్డింగ్‌లో వెబ్‌కాస్ట్ ద్వారా తిలకించారు. ఇక్కడ ఎన్టీపీసీ ఏజీఎం హెచ్ ఆర్ బిజోయ్‌కుమార్ సిద్దర్, డీజీఎం హెచ్ ఆర్ ప్రవీణ్‌కుమార్ చౌదరి, సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్, దీప్తి మహిళా సమితి సభ్యులు, ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

మంథని రూరల్, నవంబర్ 7: ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మండలంలోని ఆరెంద, అడవి సోమన్‌పల్లిలో కలెక్టర్ గురువారం పర్యటించారు. ఆరెందలె ఇంటింటి సర్వే తీరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అడవి సోమనపల్లిలోని సర్వే నంబర్ 192లో కోకాకోలా కంపెనీ స్థాపనకు గుర్తించిన 80ఎకరాల స్థలాన్ని కంపెనీ ప్రతినిధులు, టీజీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ విష్ణువర్ధన్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఆరెంద పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వెంకటాపురం నుంచి గ్రామం నుంచి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కలెక్టర్, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల జాబితా అందించాలని, సదరు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ రాజయ్య, టీజీఐఐసీ చీఫ్ ఇంజనీర్ వినోద్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ పద్మజ, డిప్యూటీ జోనల్ మేనేజర్ మహేశ్వర్, హెచ్ఎం శ్రీలత ఉన్నారు.

విశ్వభారతిలో స్కాట్,గైడ్స్ వజ్రోత్సవాలు

జ్యోతినగర్, నవంబర్ 7: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫార్మేషన్‌డేను పురస్కరించుకోని మొదటిసారిగా జిల్లాలోని ఎన్టీపీసీలోని విశ్వభారతి హైస్కూల్లో గురువారం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ వజ్రోత్సవాలను పాఠశాల యాజమాన్యం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి డీ మాధవి ముఖ్యఅతిథిగా హాజరై స్కౌట్ పతాకావిష్కరణ చేశారు. ప్రార్థన గీతం ఆలపించారు. స్కౌట్ అండ్ గౌడ్స్ విద్యార్థులు టెంట్లు నిర్మాణం, ఫస్ట్ ఎయిడ్ గురించి కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్‌తో ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, సామాజిక సేవపై అవగాహనతో దేశానికి సేవా చేసే విధంగా తయారవుతారని విద్యార్థులను అభినందించారు. భారత స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా జనరల్ సెక్రటరీ సూర్యదేవర జ్యోతి అతిథులుగా పాల్గొని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఉమ్మడి రామగుండం మండలంలోని విద్యాసంస్థల కరస్పాండెంట్లకు , హెచ్ఎం, ప్రిన్సిపాల్స్‌కు పరాక్ నాథ్ అనే ఎగ్జామ్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరిగౌడ్, హెచ్ఎం తిరుపతిగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా కులగణన

- రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు
- రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ త్వరలో పూర్తి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

శంకుస్థాపన చేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, నవంబర్ 7: చరిత్రలో నిలిచిపోయేలా కులగణన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథనిలోని సత్యసాయినగర్‌లో సహకార బ్యాంక్ నూతన భవన నిర్మాణాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బ్యాంక్ సీఈవో సత్యనారాయణరావు, వైస్ చైర్మన్ పింగిలి రమేశ్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఉన్నతాధికారులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రి శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ పరంగా, ఇతర కులాలు, 56 అంశాలతో కూడిన సర్వేను ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేపడుతున్నామన్నారు. ఈ సర్వేలో ప్రజలందరు భాగస్వాములై ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలను తెలియజేస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పాలసీ విధానాలను తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతి జిల్లాలో కమిషనర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సారి సన్నరకాలు అధిక స్థాయిలో కేంద్రాలకు వచ్చాయని, కేంద్రం పెట్టిన నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం విక్రయించిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.2లక్షల లోపు రుణాలు కలిగిన రైతులకు ఇప్పటి వరకు రూ.18వేల కోట్లు విడుదల చేసి రుణమాఫీ చేశామని, పలు సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన మిగతా రైతులకు కూడా త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం జయప్రకాశ్, సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్ది రాజు ప్రభాకర్ , రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెండ్రి రమ, ముత్తారం, మహాముత్తారం, కమాన్‌పూర్ సంఘాల చైర్మన్లు అల్లాడి యాదగిరిరావు, సోమశాంతకుమార్, ఇనగంటి భాస్కర్‌రావు, ముత్తారం మేనేజర్ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్లు మాచీడి శ్రీనివాస్, వసంత, పీఏసీఎస్ సీఈవో అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

బస్సుల్లేక ప్రయాణికుల ఇక్కట్లు

పెద్దపల్లి బస్టాండ్‌లో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

పెద్దపల్లి టౌన్, నవంబర్ 7: నిత్యం జిల్లా కేంద్రానికి వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల బస్సుల్లేక ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. గురువారం రాత్రి యైటింక్లయిన్ కాలనీ-మంథని రూట్‌లో వెళ్లే బస్సుల్లేక ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినప్పటి నుంచి బస్సుల కొరత తీవ్రంగా ఉందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. బస్సుల కొరత కారణంగా యైటింక్లయిన్‌కాలనీకి ప్రతి రోజు 8 ట్రిప్పులు ఉండగా కేవలం 6 ట్రిప్పులు మాత్రమే బస్సులు నడిపిస్తున్నారు. దీంతో బస్సులు రాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పెద్దపల్లి నుంచి యైటింక్లయిన్ కాలనీ, మంథని రూట్లలో సరిపడా బస్సులు నడపాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

నియామకం

నియామకపత్రం అందుకుంటున్న కొండయ్య

ధర్మారం,నవంబర్7: బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా ఖిలావనపర్తి గ్రామానికి చెందిన సాగంటి కొండయ్య నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ గురువారం నియామక పత్రం అందజేశారు. తనకు బాధ్యతలు అప్పగించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవరామ్, జిల్లా అధ్యక్షుడు శంకర్‌కు కొండయ్య కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ధర్మారం : విద్యార్థినిని అభినందిస్తున్న జైనరమాదేవి, సురేశ్

ధర్మారం, నవంబర్ 7: మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ 8వ తరగతి విద్యార్థి ఎం రిత్విక ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది.ఈ నెల 5న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన హ్యాండ్ బాల్ ఎంపిక పోటీల్లో రిత్విక ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ జైన సురేశ్, ఎండీ జైన రమాదేవి తెలిపారు. హుస్నాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనున్నట్లు వివరించారు. విద్యార్థినిని గురువారం అభినందించారు.

పాలకుర్తి, నవంబర్7: పాలకుర్తి మండలం జీడీనగర్ యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు.ఈనెల 8,9,10 తేదీల్లో నిర్మల్ ఎన్టీర్ స్టేడియంలో జరిగే నెట్‌బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన అష్టజియా, రిజాతబస్సుమ్, ఏంజలి, అంకిత్, చరణ్, రాంచరణ్, సాయిప్రణీత్, అభిషేక్ పాల్గొంటారని పేర్కొన్నారు.

సుల్తానాబాద్, నవంబర్ 7 : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సుల్తానాబాద్ ఖేలో ఇండియా సెంటర్ క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ గెల్లు మధుకర్ తెలిపారు. ఇటీవల సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపిన అజయ్, మహాలక్ష్మి రాష్ట్ర స్థాయి పోటీకలు ఎంపికయ్యారని తెలిపారు. వీరిని డీవైఎస్‌వో సురేశ్, ముస్త్యాల రవీందర్, సాయిరి మహేందర్, దాసరి రమేశ్, దాసరి ప్రసాద్ అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మామిడి మనీషా, ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని వీ కావ్య రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని ఆయా పాఠశాలల బాధ్యులు తెలిపారు.

హోంగార్డు కుటుంబాలకు చెక్కుల పంపిణీ

చెక్కు అందజేస్తున్న సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 7: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హోంగార్డులుగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీ వెంకటేశం, కే నగేశ్, ఏ ఫెరోజ్‌ఖాన్‌ల కుటుంబాలకు తెలంగాణ హోంగార్డ్స్ సంక్షేమ నిధి నుంచి ఒక్కొక్కరికి రూ. 15వేల చొప్పున చెక్కుల పంపిణీ చేశారు. గురువారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ఐ మల్లేశం ఉన్నారు.

వైద్య విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 7: వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్‌కోట్ సేర్మనీకి కలెక్టర్ హాజరయ్యారు. వైద్యులుగా ప్రజలకు మెరుగై సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్‌కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

గంగానగర్‌లో కార్డన్ సెర్చ్

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 7: స్థానిక గంగానగర్‌లో గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు కార్డన్‌సెర్చ్ చేపట్టారు. ధ్రువీకరణ పత్రాలు లేని 111 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకొని వివరాలు సేకరించారు. మోటార్ సైకిళ్లకు లైఫ్‌టాక్స్ ముగియడంతో వాటిని పోలీస్టేషన్‌కు తరలించి జరిమానా విధించారు. అనంతరం కాలనీవాసులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

మార్కెట్‌లో హమాలీల నిరసన

గోదావరిఖని, నవంబర్ 8: గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలు కూలి రేట్లను పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం మార్కెట్‌లో ఏఐటీయూసీ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన ఆందోళన చేపట్టారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ గౌస్ మాట్లాడుతూ హమాలీలకు కూలీరేట్లను పెంచకుండా హోల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. లేబర్ అధికారులకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గడ్డం రాంచందర్, బండారి రవీందర్, గాలిపెల్లి సతీశ్, ఆవుల ఐలయ్య, జానిమియా, గొర్రె రాజయ్య ఉన్నారు.

సమస్యల వలయంలో ఖని దవాఖాన

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్7: గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో శానిటేషన్ వ్యవస్థ విఫలమైందని, ఫార్మసీలో మందులు లేవని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మార్కపురి సూర్య పేర్కొన్నారు. చలో సర్కారీ దవాఖాన కార్యక్రమంలో భాగంగా ఏఐవైఎఫ్ బృందం ఖని దవాఖానను గురువారం సందర్శించింది. రోగులకు మందులు లేవంటూ బయట కొనుగోలు చేయాలని ఉచిత సలహాలు ఇస్తున్నట్లు నాయకులు తెలిపారు. దవాఖానకు ఎమ్మార్వై స్కానింగ్ సెంటర్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మృతదేహాలను తరలించడానికి మార్చురీ వ్యాన్లను మంజూరు చేయాలన్నారు. దవాఖాన సూపరిటెండెంట్‌ను వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు సాదుల శివకుమార్, ఆసాల నవీన్, వినయ్‌కుమార్ ఉన్నారు.

నాలాపై నిర్మించినందుకే కూల్చివేశాం

కోల్‌సిటీ, నవంబర్ 7: అడ్డగుంటపల్లి ఏరియాలో సిరి ఫంక్షన్ హాలుకు ఎలాంటి అనుమతులు లేవనీ, నాలాపై నిర్మించిన కారణంగా పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో కూల్చివేయాల్సి వచ్చిందని నగర పాలక సంస్థ కమిషనర్ జే అరుణ శ్రీ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. నగరంలో అక్రమ నిర్మాణాలను గుర్తిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో ఒక్కొక్కటిగా తొలగింపు చర్యలు చేపడుతామని తెలిపారు. అనుమతులు లేని మరికొన్ని ఫంక్షన్ హాళ్లకు సైతం నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

బ్యాటరీ వాహనాలకు దివ్యాంగుల ఎంపిక

కోల్‌సిటీ, నవంబర్ 7: దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ చేయడానికి గోదావరిఖనిలోని కమ్యూనిటీ హాలులో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎంపిక శిబిరం నిర్వహించారు. మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ శిబిరాన్ని సందర్శించారు. త్వరలోఎమ్మెల్యే మక్కాన్ సింగ్ దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేస్తారని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కొట్టె రాజయ్య, ఐసీడీఎస్ సీడీపీవో అలేఖ్య, వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

30వ డివిజన్‌లోని మల్లికార్జున్ నగర్‌లో రూ.12లక్షలతో చేపడుతున్న కల్వర్టు నిర్మాణంలో నాణ్యత పాటించాలని మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ కాంట్రాక్టర్‌కు సూచించారు. కల్వర్టు నిర్మాణ పనులను మేయర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఓదెల, నవంబర్ 7: హరిపురం గ్రామానికి చెందిన గ్యారవేని శ్రీనివాస్ (39) రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కొలనూర్ రైల్వే గేట్ వద్ద నుంచి హరిపురం గ్రామానికి వారం క్రితం బైక్ పై వెళ్తుండగా రోడ్డు మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడ్డ శ్రీనివాస్‌ను హైదరాబాద్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా, పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

జూలపల్లిలో మోడల్ సర్వే

జూలపల్లి, నవంబర్ 7 : సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే సమర్థవంతంగా చేపట్టడానికి అధికారులు, సిబ్బంది సమయాత్తమవుతున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటి దాకా ఇంటింటా పర్యటించి 10,200 కుటుంబాలను గుర్తించి స్టిక్కర్లు అతికించారు. ఆయా గ్రామాల్లో ఈ నెల 9 నుంచి కుల గణన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జూలపల్లిలో గురువారం మోడల్ సర్వే నిర్వహించి 75 అంశాల సంబంధించి వివరాలు సేకరించి నమోదు చేశారు. ఇక్కడ తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఏఎస్‌వో ప్రకాశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖాజా, ఫీల్డ్ అసిస్టెంట్ పాటకుల నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంథని రూరల్, నవంబర్ 7: మండలంలోని నాగారం గ్రామంలో నిర్వహిస్తున్న కుల గణన శాంపిల్ సర్వే జడ్పీ సీఈవో కాసర్ల నరేందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాంపిల్ సర్వే ప్రక్రియను పరిశీలించడంతో పాటు సిబ్బంది పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు
''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నిరుపేద విద్యార్థికి సాయం

ధర్మారం,నవంబర్7: ధర్మారం పరిధి జక్కన్నపల్లికి చెందిన విద్యార్థి పగిడి గణేశ్‌కు స్థానిక అలయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. గణేష్ కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదుతున్నారు. ఎంతో కష్టపడి అగ్నివీర్ పరీక్షలో అర్హత సాధించాడు. ఫిజికల్ ఫిట్‌నెస్, ఈవెంట్స్ కోసం డిఫెన్స్ అకాడమీలో శిక్షణ తీసుకోవడానికి ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. గణేష్ పరిస్థితిని మోడల్ స్కూల్ పీఈటీ మేకల సంజీవ్ రావు క్లబ్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. సభ్యులు స్పందించి అతనికి రూ.5,016 సాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, క్లబ్ అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి, ఎండీ బాబా, సభ్యులు మల్యాల సత్యనారాయణ, సాయినాథ్ చారి, కనగర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ఎదుట యువతి బైఠాయింపు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 7: ప్రేమించి మోసం చేశాడంటూ ఓ యువతి ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించిన సంఘటన మండలంలోని కూనారం లో గురువారం చోటు ఏసకుంది. యువతి, ఆమె కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కూనారం గ్రామానికి చెందిన దాసరి ప్రత్యూష అదే గ్రామానికి చెందిన జంగిటి అనిల్ నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పెండ్లి ప్రస్తావన తీసుకు రాగా, అనిల్ నిరాకరిస్తూ వస్తున్నాడు. దీంతో ప్రత్యూష ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, ప్రత్యూషకు నచ్చచెప్పడంతో నిరసన విరమింప చేసింది. ప్రత్యూషకు అనిల్‌తో వివాహం జరిపించాలని యవతి తల్లిదండ్రులు, గ్రామస్తులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.

ఉచిత వైద్య శిబిరం

మంథని, నవంబర్ 7: స్థానిక ఏఎంసీ కార్యాలయ ఆవరణలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకోతో పాటు మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు డాక్టర్ దీక్షిత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

జూలపల్లి, నవంబర్ 7 : తేలుకుంటలోని కేజీబీవీ, పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాలను డీఐఈవో కల్పన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు, అధ్యాపకులతో వేర్వేరుగా సమావేశమై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని, అధ్యాపకులు సకాలంలో సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను సిద్ధం చేయాలని ఆదేశించారు.

పరామర్శ

జూలపల్లి, నవంబర్ 7 : జూలపల్లికి చెందిన వొల్లాజి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట లోక రవీందర్‌రెడ్డి, మేర శ్రీనివాస్, తాజొద్దీన్, అంకూస్ ఉన్నారు.

కోత పెట్టకుండా వడ్లు కొనుగోలు చేయిస్తాం

పెద్దపల్లి రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, నవంబర్7: రైతులు పండించిన వడ్లను మిల్లర్లు కోత పెట్టకుండా కొనుగోలు చేయిస్తామని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావు తఅన్నారు. పెద్దపల్లి సింగిల్ విండో పరిధిలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్, కొత్తపల్లి, మూలసాల, భోజన్నపేట, హన్మంతునిపేట, రాంపల్లి, మారేడుగొండ, గుర్రాంపల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్, సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ బండారి రామ